
బాలాజీనగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో..


వివేకానందనగర్‌లో..


బాలానగర్ కార్పొరేటర్ కార్యాలయం వద్ద..


అల్లాపూర్, శ్రీ వివేకానందనగర్‌లో..

మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడదాం

కాలనీలు, బస్తీల్లో వినాయక విగ్రహాల పంపిణీ

పర్యావరణ పరిరక్షణపై అవగాహన ● పలు పాఠశాలల్లో విగ్రహాల తయారీ

వినాయక చవితిని పురస్కరించుకుని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు, పలు పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో వాడవాడలా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో అధికారులు మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా అందజేశారు. పలు పాఠశాలల్లో వినాయకుడి వేషధారణలో చిన్నారులు అలరించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని పూజించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన వినాయకుల వల్ల నీరు కలుషితం అవుతుందని తద్వారా జలచరాలకే కాకుండా భావి తరాలకు ఎంతో చెడు చేసిన వారమవుతామన్నారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. – కూకట్‌పల్లి(జోన్‌బృందం)




కూకట్‌పల్లిలో మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


ఆల్విన్‌కాలనీలో..


మూసాపేట డివిజన్‌లో..


వివేకానందనగర్ డివిజన్‌లో..


ఆల్విన్‌కాలనీ జలకన్య హోటల్ వద్ద..


అల్లాపూర్ వార్డు కార్యాలయంలో..


శేరిలింగంపల్లి ఎమ్మెల్యే నివాసంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన అరెకపూడి గాంధీ


కేపీహెచ్‌బీకాలనీలోని 3వ ఫేజ్ వార్డు కార్యాలయంలో..


మట్టి వినాయక ప్రతిమలను తయారు చేస్తున్న కిడ్డీ మౌంట్ లిటెరా పాఠశాల విద్యార్థులు


వినాయక జన్మ వృత్తాంతం దృశ్య నాటకంలో పాల్గొన్న చిన్నారులు


వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న మూసాపేట మాజీ కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్

కొణతం దిలీప్ అరెస్ట్ అనైతికం

ఆల్విన్‌కాలనీ: ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే గొంతుకలపై నిర్బంధాలు విధించటం సరికాదని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్‌యస్ రాష్ట్ర నాయకులు మాచర్ల భద్రయ్య అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి కొణతం దిలీప్‌ను నిర్బంధించటం దారుణమన్నారు. ఆయనను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధ పాలన కొనసాగిస్తూ తప్పలను ఎత్తి చూపుతున్న వారిని టార్గెట్ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎన్ని నిర్బంధాలు విధించిన కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తి చూపుతూనే ఉంటామన్నారు.

నిమజ్జన ఏర్పాట్ల తనిఖీ


ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఏసీపీ శ్రీనివాసరావు తదితరులు

మూసాపేట: కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువు వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను శుక్రవారం కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు పరిశీలించారు.ఈఈ, డీఈఈలతో కలిసి పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భక్తులు నిమజ్జన సమయంలో పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి సిఐ ముత్తు, ఎస్‌ఐ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు వేగవంతం చేయాలి

కుత్బుల్లాపూర్: పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు ప్రణాళిక రూపొందించాలని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో జంటసర్కిళ్ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న వర్షాలకు పలు ప్రాంతాల్లో రోడ్లు కొట్టుకుపోయాయని, యుద్ధ ప్రాతిపదికన వాటికి మరమ్మతులు చేసి రాకపోకలకు ఆటంకం కలుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. డివిజన్లలో చేపట్టాల్సిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఈఈ లక్ష్మీ గణేష్, డిఈ పాపమ్మ, ఏఈ మల్లారెడ్డి, అనురాగ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి


నవీన్ (ఫైల్)

బాలానగర్: దూలపల్లిలో వినాయక మండపం ఏర్పాటు చేస్తుండగా విద్యుదాఘాతం సంభవించి ఒకరు మృతి చెందారు. పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్ పరిధికి చెందిన నవీన్ చారి వినాయక చవితి సందర్భంగా ఏర్పాట్లు చేసున్నాడు. ఈక్రమంలో కరెంట్ షాక్ తగిలి, అక్కడికక్కడే మృతి మరణించాడు. మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించిన పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వరద సమస్యకు శాశ్వత పరిష్కారం


కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్‌ను సన్మానిస్తున్న నాగార్జున కాలనీ వాసులు

బాలానగర్: ఫతేనగర్ డివిజన్ పరిధిలోని నాగార్జున కాలనీలో ఓ మోస్తరు వర్షం కురిస్తే కాలనీ జలమయమయ్యేది. సమస్యను పరిష్కరించేందుకు ఇండస్ట్రియల్ గోడలకు ఆనుకుని ఉన్న కాలువను అనుసంధానిస్తూ రోడ్డుకు అడ్డంగా వర్షపు నీటి కాలువను నిర్మించారు. గౌతమ్ నగర్‌పై నుంచి వచ్చే నీటి ప్రవాహాన్ని నూతన ంగా నిర్మించిన కాలువలోకి మళ్లిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. దీంతో ఇటీవల కురిసిన వర్షాలకు కాలనీ ముంపునకు గురికాలేదని కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. వరద నివారణ చర్యలు తీసుకున్నందుకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ధన్యవాదాలు తెలుపుతూ శుక్రవారం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, ఏఈ పవన్‌ను కాలనీ వాసులు సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌యస్ పార్టీ సీనియర్ నాయకులు నజీర్, డివిజన్ అధ్యక్షులు కంచి భిక్షపతి, సలావుద్దీన్, బాగయ్య, అబ్దుల్ మాలిక్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్లు కిటకిట

ఓల్డ్‌బోయిన్‌పల్లి: వినాయక చవితిని పురస్కరించుకుని పూజాసామగ్రి విక్రయ కేంద్రాలతో ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని పలు ప్రాంతాలు శుక్రవారం కిటకిటలాడాయి. ఓల్డ్‌బోయిన్‌పల్లి చౌరస్తాలో రద్దీ నెలకొంది. పండ్లు, పూలు, ఇతరత పూజాసామగ్రి విక్రేతలతో పాటు పూజకు వినియోగించే పత్రి కొనుగోలు చేసేందుకు వచ్చిన మహిళలతో సందడి నెలకొంది. గణనాధుని ప్రతిష్టకు కావాల్సిన మారేడ్ ఆకు, గరక, ఉమ్మెంత, రేగు, ఉత్తరేణి, తులసీపత్రం, మామిడి, గన్నేరు, దానిమ్మ, వావిలీ, జాజిపత్రి, జెమ్మీ, రావి, జిల్లేడు, తమల, అరటి ఆకులతోపాటు ఉమెంత కాయ, పాలగోష, అరటి పండ్లు, జామకాయలను అమ్మకానికి ఉంచారు. మార్కెట్‌లో బంతి రూ.100 కిలో, చామంతి రూ.200, అరటిపండ్లు రూ.70 డజను చొప్పున విక్రయించారు.




రైతు బజార్ రోడ్డులో వినియోగదారుల సందడి

బస్సులో మర్చిపోయిన బ్యాగ్ ప్రయాణికుడికి అప్పగింత


ప్రయాణికుడికి బ్యాగ్ అప్పగిస్తున్న డ్రైవర్ రాజ్‌కుమార్

మూసాపేట: ఆర్టీసీ బస్సులో ఓ ప్రయాణికుడు మరచిపోయిన బ్యాగ్‌ను అతడికి అప్పగించి ఆర్టీసీ సిబ్బంది నిజాయితీ చాటుకున్నారు. కూకట్‌పల్లి డిపోకు చెందిన 19కె బస్సులో అజార్ అనే వ్యక్తి మాసబ్ ట్యాంక్ వద్ద బస్సు ఎక్కి ఎస్ఆర్ నగర్‌లో దిగి వెళ్తూ బ్యాగును బస్సులోనే మర్చిపోయి వెళ్లిపోయాడు. టికెట్‌పై ఉన్న హెల్ప్ లైన్ నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించడంతో సిబ్బంది బస్సు డ్రైవర్ రాజ్‌కుమార్ నెంబర్ ఇచ్చారు. దీంతో అతను డ్రైవర్ రాజ్‌కుమార్‌కు ఫోన్ చేసి చెప్పడంతో బ్యాగ్‌ను తన వద్ద ఉంచుకున్న అతను డిపోలో ట్రాఫిక్ ఇన్‌చార్జి సునీత, కండక్టర్ సునీతతో కలిసి అతడికి అందజేశారు. బ్యాగ్‌లో ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఉన్నాయని బ్యాగ్‌ను అందజేసినందుకు ఆర్టీసీ సిబ్బందికి అజార్ కృతజ్ఞతలు తెలిపాడు.

ఉపాధ్యాయ వృత్తి గౌరవ ప్రదమైనది


కార్యక్రమంలో పాల్గొన్న కూకట్‌పల్లి ఎంఈఓ హరీష్ చంద్ర తదితరులు

కూకట్‌పల్లి: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవ ప్రదమైనదని కూకట్‌పల్లి మండల విద్యాధికారి హరీష్ చంద్ర అన్నారు. ఉపాధ్యా దినోత్సవ వేడుకల్లో భాగంగా కూకట్‌పల్లి మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం కూకట్‌పల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. సందర్భంగా ఆయన ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారిపై మరింత బాధ్యత పెరుగుతుందన్నారు. కేవలం పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడమే కాకుండా, సమాజాభివృద్ధిలోనూ పాలు పంచుకోవాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు తమ వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కూకట్‌పల్లి మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా బి. రాజిరెడ్డి, టి. రవి, జగదీశ్వర్, ఏ. సుజాత, పర్హానా బేగం, ఎండి సాబేర్ ఆలీ, పవిత్ర, ఏ. నీరజ, డి. జ్యోతి, పి. కవిత ఎంపికయ్యారు. ఏఎంఓ రవీందర్ రాజు, ఎంఎస్ఓ కిషన్, పిఆర్‌టియూటియస్ మండల అధ్యక్షులు వెంకట్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి విఠల్, యుటిఎఫ్ మండల అధ్యక్షులు మస్తాన్ వలి, ఎస్‌టియు అధ్యక్షుడు రవీందర్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి తీరని లోటు

కుత్బుల్లాపూర్: జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి తెలంగాణ సమాజానికి తీరని లోటని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు అశోక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం షాపూర్‌నగర్‌లోని ఉషోదయ టవర్స్ వద్ద జిట్టా బాలకృష్ణారెడ్డి చిత్రపటానికి ఐద్యవేదిక సభ్యులు నివాళులర్పించారు.

కమ్యూనిటీ హాల్ స్థలం కబ్జాకు యత్నం

అడ్డుకున్న స్థానికులు

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని జయనగర్ కాలనీకి చెందిన కమ్యూనిటీ హాల్ స్థలానికి కొందరు ప్రైవేట్ వ్యక్తులు ఫెన్సింగ్ నిర్మిస్తుండటంతో కాలనీవాసులు అడ్డుకున్నారు. ఈ భూమిపై తమకు కోర్టు ఉత్తర్వులు ఉన్నాయంటూ కొందరు వ్యక్తులు శుక్రవారం ఉదయం పనులు చేపట్టడంతో స్థానికంగా ఉద్రిక్తత నెలకొంది. స్థానిక కాలనీ వాసులు, మహిళలు వచ్చి ఫెన్సింగ్ వేస్తున్న వారిని అడ్డుకునేందుకు యత్నించారు. దీంతో వారు అక్కడే ఉన్న మహిళలను వీడియో తీస్తూ బెదిరించటంతో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అక్కడికి చేరుకొని కూకట్‌పల్లి పోలీసులను రప్పించారు. స్థలాన్ని స్వాధీనంచేసుకునేందుకు వచ్చిన వారు తమ వద్ద ఉన్న పత్రాలను, కోర్టు జారీ చేసిన ఇంటరిమ్ ఆర్డర్ కాపీలు చూపించగా వారిని అక్కడి నుంచి పంపించారు. అనంతరం కాలనీ వాసులతో కలిసి ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ 30 ఏళ్ల క్రితం జయనగర్ కాలనీ లే అవుట్ ఏర్పాటు చేయటం జరిగిందని, ప్రస్తుతం ఉన్న ఈ ఖాళీ స్థలంలో కమ్యూనిటీ హాల్‌తో పాటు వినాయక చవితి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొందరు ప్రైవేట్ వ్యక్తులు తప్పుడు డాక్యుమెంట్లను సృష్టించి భూమి తమదంటూ కబ్జాకు యత్నిస్తున్నారని ఆరోపించారు. హెచ్‌ఎండీఏ లే అవుట్ ప్రకారం ఇక్కడ కాలనీకి సంబంధించిన పార్కు ల్యాండ్‌గా అధికారులు ఆర్‌టీఏ ద్వారా ధృవీకరించినట్లు తెలిపారు. అయినా కొన్నేళ్లుగా కొందరు వ్యక్తులు సదరు స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నిస్తూనే ఉన్నారని వారిపై ఇప్పటికే కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. హైకోర్టు ఆర్డర్ పేరు మీద కబ్జా చేసేందుకు యత్నిస్తున్న వారిపైన చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.


మాట్లాడుతున్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ

అధిక వడ్డీ ఆశచూపి రూ. కోట్లు టోకరా..

బిచానా ఎత్తేసిన రియల్ ఎస్టేట్ సంస్థ



ఫిర్యాదు చేసేందుకు వచ్చిన బాధితులు

కేపీహెచ్‌బీకాలనీ: అధిక వడ్డీ ఆశ చూపి అమాయక ప్రజల నుంచి రూ. కోట్లు వసూలు చేసిన ఓ రియల్ ఎస్టేట్ సంస్థ బిచానా ఎత్తేయడంతో బాధితులు లబోదిబోమంటూ శుక్రవారం కేపీహెచ్‌బీ పోలీసులను ఆశ్రయించారు. కేపీహెచ్‌బీ పోలీసులు, బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... సురేష్ కుమార్ అనే వ్యక్తి వీ ఓన్ ఇన్‌ఫ్రా గ్రూప్ పేరుతో రియల్ ఎస్టేట్ సంస్థను స్థాపించాడు. సర్దార్ పటేల్ నగర్‌లోని ఓ భవనం మొదటి అంతస్తులో ఏడాదిన్నర క్రితం కార్యాలయాన్ని ప్రారంభించాడు. నగరం చుట్టు పక్కల ప్రాంతాల్లో ఎకరాల కొద్దీ భూములు కొంటూ వ్యాపారం నిర్వహిస్తున్నామని పెట్టుబడి కింద డబ్బులు ఇచ్చిన వారికి పెట్టుబడిని బట్టి నాలుగు శాతం వరకు వడ్డీ చెల్లిస్తామని ప్రచారం చేసుకున్నారు. ఈ విధంగా మొదట్లో రూ.లక్ష పెట్టిన వారికి నెలకు రూ. 6 వేల వరకు వడ్డీ చెల్లిస్తూ నమ్మకం కలిగించాడు. తర్వాత వికారాబాద్ జిల్లా, మర్పల్లి మండలం, నర్సాపూర్ గ్రామంలో 30 ఎకరాల స్థలం ఉందని రూ. 5 లక్షలు ఇచ్చిన వారికి ఒక గుంట భూమి రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు 25 నెలల వరకు నెలకు నాలుగు శాతం వడ్డీ చెల్లించి అసలు డబ్బులు కూడా తిరిగి ఇచ్చి భూమిని వెనక్కి తీసుకుంటామని నమ్మించారు. దీంతో చాలా మంది రూ. ఐదు లక్షలు చెల్లించగా కొందరికి గుంట భూమి రిజిస్ట్రేషన్ చేశాడు. మరికొందరికి అగ్రిమెంట్లు చేశాడు. అయితే నెల నెలా వడ్డీ చెల్లిస్తూ వచ్చాడు. ఇదే క్రమంలో ఇటీవల కాలంలో రూ.10 లక్షల పథకం అమలులోకి తీసుకువచ్చిన అతను పలువురి నుంచి రూ.10 లక్షలు తీసుకుని కొందరికి చెక్కులు, మరికొందరికి భూమి అగ్రిమెంట్లు చేశాడు. ప్రతి నెలా 2 నుంచి 5లోగా వడ్డీ డబ్బులు చెల్లిస్తూ వస్తున్న సురేష్ కుమార్ ఈ నెల 5వ తేదీ వచ్చినా వడ్డీ డబ్బులు చెల్లించకపోవడంతో అనుమానం వచ్చిన కొందరు పెట్టుబడిదారులు సర్దార్ పటేల్ నగర్‌లోని కార్యాలయానికి వెళ్లగా మూసివేసి ఉంది. చుట్టుపక్కల వారిని విచారించగా ఇటీవల కార్యాలయంలోని సామగ్రిని తరలించారని, కార్యాలయం ఖాళీ చేసి వెళ్లిపోయారని చెప్పారు. ఫోన్ చేసేందుకు యత్నించగా స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో బాధితులు కేపీహెచ్‌బీ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. సుమారు 40 మందికి పైగా కేపీహెచ్‌బీ పోలీసులు ఆశ్రయించి ఫిర్యాదు చేయగా బాధితులు పెద్ద సంఖ్యలో ఉండవచ్చునని భావిస్తున్నారు. సదరు సంస్థపై సైబరాబాద్ ఎకనామిక్స్ అఫెన్స్ వింగ్ (ఈఓడబ్ల్యూ) ద్వారా విచారణ జరిపిచర్యలు తీసుకుంటామని, కేసును సదరు విభాగానికి బదిలీ చేస్తున్నట్లు కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు.